www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -328 గురువారం 5 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

- 101 మంది గల్లంతయినట్లు సమాచారం



**కొలంబో, మార్చి 4 ప్రజావినికిడి,** ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు.

మిగతా2లో...

## ఐదోరోజూ పరస్పర దాడులు

ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు

టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం

మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి



2లో

## హోంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ

ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన



**న్యూఢిల్లీ, మార్చి 4 ప్రజావినికిడి, :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతో ంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం

మిగతా2లో...

## సింగూర్ డ్యామ్ భద్రతకు

# కట్టుదిట్టమైన చర్యలు

త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా

ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు

జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి

పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా

ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి

అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు






**హైదరాబాద్,వమార్చి 4 ప్రజావినికిడి,** సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఆయన నీటి పారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని

మిగతా2లో...

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి



త్వరలోనే వివరాలు బయటపెడతాం

జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,మార్చి 4 ప్రజావినికిడి,** యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్

మిగతా2లో...

## 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్



**హైదరాబాద్, మార్చి 4 ప్రజావినికిడి,** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి

మిగతా2లో...

## జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్ తదితరులు



క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక గూండాగిరీ


మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు

ఆదిలాబాద్,మార్చి 4 : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో

మిగతా2లో...

## వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

- 25కు చేరిన మృతుల సంఖ్య



**కాకినాడ, మార్చి 4 ప్రజావినికిడి,** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలు డులో మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగు తుంది. పంట పొలాల మధ్య నెలకొల్పి తయారీ కేంద్రంలో ఫిబ్రవరి 28న

మిగతా2లో...

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

- 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ
- ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహా

**హైదరాబాద్,మార్చి 4 ప్రజావినికిడి,** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ మిగతా2లో...





## రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు

నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం

మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక

**హైదరాబాద్ మార్చి 4 ప్రజావినికిడి,** రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు. కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, మిగతా2లో...

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయం లో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు.సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్‌లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ÷ల్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.

# జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారి నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలెక్టర్లు, ఎస్పీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించిన కార్యక్రమాలను ఒక వేడుక వాతావరణంలో జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# డిజిటల్ జనగణనకు తెలంగాణ సిద్ధం..

**మే 11 నుంచి తొలి దశ**

**దేశంలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో లెక్కింపు**

**సొంతంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్**

**ఏ ఒక్క ఇల్లు వదలకుండా పక్కాగా లెక్కించాలని అధికారులకు ఆదేశాలు**



**హైదరాబాద్ మార్చి 4 ప్రజావినికిడి,**

దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ జనాభా గణన (జనగణన) ప్రక్రియలో భాగంగా తెలంగాణలో తొలి దశ పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర కట్టడాల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.ఈసారి జనగణన ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోనుంది. దేశ చరిత్రలోనే మొదటిసారి జనాభా లెక్కలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నేరుగా స్మార్ట్‌ఫోన్లలో వివరాలను నమోదు చేస్తారు. ఇది సమాచార సేకరణలో వేగాన్ని, కచ్చితత్వాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు “సెల్ఫ్-ఎన్యూమరేషన్“ పేరిట ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా అందుబాటులోకి తేనున్నారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందు నుంచే ప్రారంభమవుతుందని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

**పక్కాగా వివరాలు నమోదు చేయాలి: సీఎస్**

క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సీఎస్ స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన తండాలు, పట్టణాల్లోని మురికివాడలతో సహా రాష్ట్రంలోని ఏ ఒక్క కట్టడాన్ని కూడా వదిలిపెట్టకుండా జాబితాలో చేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి, డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్ పనితీరు, సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను ఆమె విశదీకరించారు. ఈ డిజిటల్ విధానం వల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడంతో పాటు, భవిష్యత్ ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

# ఐదోరోజూ పరస్పర దాడులు

**టెహ్రాన్, మార్చి 4 ప్రజావినికిడి, :** ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మెస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మెస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎదుట లొంగిపో యారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు ,అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందిం చారు. దేశంలో మావోయి స్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

(మొదటి పేజీ తరువాయి)

శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు.

# బాసర ఆర్జీయుకేటీలో విద్యార్థులపై వేధింపులు..

## మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు.. -సమగ్ర విచారణకు ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్..

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులపై జరుగుతున్నపోలీసుల బెదిరింపులు, యాజమాన్యం వేధింపులు గత కొన్ని సంవత్సరాలుగా నుండి చోటుచేసుకుంటున్నవరుస విద్యార్థి మరణాలపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికారిక ఫిర్యాదు సమర్పించింది. ఈ సందర్భంగా ఆప్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ప్రాథమిక హక్కులు కాలరాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాల కోసం ప్రశ్నిస్తున్న విద్యార్థులను స్థానిక డీఎస్పీ, పోలీసులు బహిరంగంగా బెదిరించడం "మీపై కేసులు పెడతాం మీ కెరీర్ నాశనం చేస్తాం" అని హెచ్చరించడం అత్యంత దారుణమని



పేర్కొన్నారు. అదే విధంగా యూనివర్సిటీ అధికారులు విద్యార్థులను పిలిపించి పరీక్షల్లో ఫెయిల్ చేస్తామని బెదిరించడం, విద్యార్థి నాయకుడు మనీష్ రెడ్డి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఫిబ్రవరి 22న ఓ దినపత్రికలో వెలువడిన కథనం ప్రకారం నిధుల గోల్‌మాల్ ఆరోపణలు వెలుగులోకి రావడంతో అవినీతిని ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కడానికే ఈ మానసిక ఒత్తిళ్లు తెస్తున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని తెలిపారు. పార్టీ డిమాండ్లు : 1. బాసర ఆర్జీయుకేటీలో గతంలో జరిగిన విద్యార్థుల మరణాలు, ప్రస్తుతం జరుగుతున్నవేధింపులపై సిట్టింగ్ జడ్జితో లేదా స్వతంత్ర కమిటీతో సమగ్ర విచారణ జరపాలి. 2. విద్యార్థులను బెదిరిస్తున్న డీఎస్పీ సంబంధిత వర్సిటీ అధికారులపై తక్షణ చర్యలు చేపట్టాలి. 3. క్యాంపస్‌లో భయాందోళనలను తొలగించి, విద్యార్థుల ప్రాణ రక్షణ, విద్యా హక్కులను నిర్ధారించాలి. రాష్ట్ర భవిష్యత్తైన విద్యార్థుల రక్షణ కోసం గౌరవ మానవ హక్కుల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నగరంలో దోమలు.. ప్రమాదకర స్థాయికి

## ప్రజల ఆరోగ్యం అంటే అధికారులకు లెక్కలేదా.?
## ఫాగింగ్ చేయటమే మరచిన అధికారులు..
## ఫాగింగ్ నిధులు ఎవరి పాలవుతున్నాయి.?
## దోమల సమస్య పట్టించుకోని ప్రజా ప్రతినిధులు..



**(జె.సతీష్ - ప్రజా వినికిడి):** హైదరాబాద్ నగరంలో దోమలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. నగరంలో ఎండలు ముదురుతుండటంతో పాటు గాలిలో తేమ శాతం పెరగడంతో దోమల బెడద ఒక్కసారిగా ఎక్కువైంది. సాయంత్రం 6 గంటలు దాటిందంటే చాలు ఇళ్లలోకి, బాల్కనీల్లోకి దోమలు గుంపులు గుంపులుగా చేరుతుండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు.

తార్నాక,నాచారం పరిసరాల్లో సాయంత్రం అయితే చాలు వీధుల్లో నడవడం కష్టసాధ్యంగా మారింది. ఇళ్లలో కిటికీలు తెరవలేని పరిస్థితి. ఎక్కడ చూసిన దోమల దండు ప్రజలను చుట్టుముడుతోందికానీ ప్రశ్న ఏంటంటే దోమల నివారణ చర్యలు ఎక్కడ.? ఫాగింగ్ యంత్రాలు మూలన పడేశారా.? మీకు నచ్చినప్పుడు ఫాగింగ్ చేస్తే దోమలు నివారణ అవుతాయా.? అధికారులు మౌనం ఎందుకు.? ప్రజలు పాలకులకు చెబుతున్నది ఒక్కటే "మున్సిపల్ ఫాగింగ్ వాహనం ఎప్పుడొచ్చిందో గుర్తులేదు"ప్రతి వారం రావాల్సిన ఫాగింగ్ వాహనాలు నెలలుగా కనిపించకపోవడంతో, హెచ్ఎంటి నగర్ చెరువు పై గుర్రపుడెక్క, ఎర్రగుంట చెరువులో మురికి కుంప, కాలనీల్లో నిల్వ నీరు దోమల పెంపక కేంద్రాలుగా మారింది. డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయనే భయం ప్రజల్లో తీవ్రంగా ఉంది. అయిన బాధ్యత వహించాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ఇంత తీవ్ర సమస్యపై ఎమ్మెల్యేలు స్పందించరా.?

నాచారం తార్నాక పరిసర ప్రాంతాలలో దోమలు విపరీతంగా ఉన్నాయని అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం గా వ్యవహరించడం ఎందుకని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రోజైన ఎమ్మెల్యేలు తార్నాక,నాచారం ప్రాంతాలలో గంటసేపు ఒకే ప్రాంతంలో ఉంటే వాస్తవ పరిస్థితి తెలుస్తుందని అప్పుడు ప్రజలు ప్రతిరోజు ఎంత నరకం అనుభవిస్తున్నారో తెలుస్తుంది. పన్నులు క్రమంగా చెల్లిస్తున్నాం. కానీ కనీస సేవలు కూడా లేవు. పిల్లలు బయట ఆడలేరు. వృద్ధులు బయట కూర్చోలేక ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల హాస్టళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్లు ఇలా ఎక్కడ చూసినా ఒకే పరిస్థితి దోమలు బాబోయ్ దోమలు అంటూ భయం కలిగిస్తుంది. ఇప్పటికైన పాలకులు మేల్కొని ప్రజల ఆరోగ్యం రాజకీయాలకంటే గొప్పదనిఫోటోలకు పరిమితమయ్యే కార్యక్రమాలు కాకుండా, ప్రతివారం ఫాగింగ్, డ్రైనేజీ శుభ్రపరచడం, లార్వా నివారణ చర్యలు,పబ్లిక్ అవగాహన కార్యక్రమాలు వెంటనే నిర్వహించాలి.

దోమలు కుడితే జ్వరం వస్తుంది కానీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ప్రతినిధులపై ప్రజల విశ్వాసమే పోతుంది. తిరిగి ఎన్నికలలో గెలవడం అసాధ్యం అవుతుంది.

తార్నాక,నాచారం లో పరిస్థితి ఇలాగే కొనసాగితే,అది కేవలం డివిజన్ ల సమస్య కాదు ప్రజల ఓట్లతో గెలిచిన పాలకుల వైఫల్యం.

### ప్రభుత్వం నిధులు ఇచ్చింది, అయితే పని ఎక్కడ.?

ప్రభుత్వం ప్రతి ఏడాది దోమల నివారణ కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని అధికార గణాంకాలు చెబుతున్నాయి.

అయితే వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఫాగింగ్ నిధులు ఎంతమంది అధికారుల జేబుల్లోకి వెళు తున్నాయో ప్రభుత్వానికే తెలియాలి. ఫాగింగ్ పేరుతో అధికారుల నిర్లక్ష్యం ఒకవైపు ఉంటే మరోవైపు నిధుల స్వాహా కనిపిస్తోందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘం యాత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజ్ కుమార్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్): మార్చ్ 4,** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం (పటేల్స్) యాత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా టి.రాజ్ కుమార్ ను తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవన్న, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అర్. వి.మహేందర్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడాతూ తనపై ఉంచిన నమ్మకాన్ని తూచ తప్పకుండా చేస్తానని హామీనిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవన్న, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అర్. వి.మహేందర్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వాజేడులో లైన్మెన్ దివాస్ దినోత్సవం

## ప్రశంసా పత్రం అందజేత



**ప్రజావినికిడి, (వాజేడు):మార్చి 4**వాజేడు మండల పరిధిలోని సబ్ స్టేషన్ నందు అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరికీ అందుబాటులో ఉండి రైతులకు 24 గంటలు విద్యుత్తును ప్రజలకు అనువుగా ఉండి వారి యొక్క సేవలను గుర్తింపుగా ఈ రోజు విధ్యుత్ లైన్మెన్ దివాన్ సందర్బంగా లైన్ ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ లైన్మెన్ హన్మాండ్ వర్కర్స్ బ్రేక్ డౌన్ టీమ్ కు సన్మానంతో పాటు లైన్మెన్ దివాస్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎఈ, అర్షద్ అహ్మద్, సబ్ ఇంజనీర్ నగేష్ ఎల్ఐ వెంకటేశ్వర్లు. యాకుబ్ పాషా ఏ యల్ యమ్ రమేష్,వంశీ, రాజేందర్,కిరణ్, సురేష్ బాబు,రాజబాబు, కొండలు,మోహన్ రావు,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# 9వ వార్డు ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ ప్యాట అశోక్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో హోలీ పండుగ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అశోక్ కుమార్ ప్యాట స్నేహితులు,వార్డు ప్రజలతో కలిసి రంగుల ఉత్సాహంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోలీ పండుగ స్నేహభావం, ఐక్యత, ఆనందానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. కుటుంబాల్లో ప్రేమాభిమానాలు మరింత బలపడాలని,సమాజంలో ఆప్యాయత అనురాగాలు విరాజిల్లాలని కోరుతూ షాద్ నగర్ పట్టణ ప్రజలందరికీ హృదయపూర్వక హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హోలీ పండుగ ప్రతి ఇంటిలో ఆనందపు వెలుగులు నింపుతూ,అందరి జీవితాల్లో విజయ రంగులు పులుమాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.

# ఎస్.ఎన్.డీ.పీ.పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**చంపాపేట డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ నందు జరుగుతున్న ఎస్.ఎన్.డీ.పీ.పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పలువురు అధికారులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల మీద సుధీర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. సరిఅయిన ముందస్తు ప్రణాళికలు లేకుండా పనులు ప్రారంభం చేశారని అన్నారు. ప్రస్తుత పనుల్లో లెవెల్స్ సరిపోవడం లేదని కావునఅట్టి పనుల్లో భాగంగా సరిఅయిన ఎత్తుపల్లాలు చూసుకొని చేయలని సూచించారు. అలాగే పనులు మందకొడిగా సాగుతున్నాయని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. మరియు ఈ పనుల్లో ఏమైనా అనుమానాలు ఉంటే స్థానిక కాలనీ రిటైర్డ్ మున్సిపల్ అధికారులు దశరథరెడ్డి,మోహన్ రెడ్డి సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ఇట్టి పనుల్లో భాగంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రెడ్డికాలనీ కమ్యూనిటి హాల్ నందు అదనపు అంతస్తు కోసం ప్రతిపాదనలు పంపించి మరొక్క అంతస్తు నిర్మించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.డీ.పీ.ఈ.ఈ.వరలక్ష్మి,డీ.ఈ.శ్రావణ్ కుమార్,ఏ.ఈ.మహేందర్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు రాజిరెడ్డి,చలమల యాదిరెడ్డి,ముద్ద కళ్యాణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సహజ రంగులతో ఘనంగా హోలీ వేడుకలు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):మార్చ్ 4,**

హోలీ సంధర్భంగా జనగామ జిల్లా ఎల్లంల గ్రామంలో చేనేతా మహిళా శిక్షణ సభ్యులందరు హోలీ ప్రకృతి సహజ సిద్ధ రంగులతో ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతి రంగులతో తయారు చేయబడిన ఇండిగో,బ్లూ. మోదుగ పువ్వులు, బంతిపూవులు, బెల్లంతో తయారైన కనిం,మందారం, దానిమ్మ తొక్కలు, గోరింటాకు,బ్రౌన్, రంగు ఇలాంటి రంగులతో హోళి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని సభ్యులు పేర్కొన్నారు. ఎలాంటి కెమికల్ రంగులు లేకుండా చెట్టు రంగులతో ప్రకృతితో తయారు చేయబడిన రంగులతో హోళి జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మాస్టరు కర్నాటి నారాయణ,పద్మ శ్రీ అవార్డుగ్రహీత చింతకింది మల్లేశం,యునైటెడ్ వే హైదరాబాద్ సంస్థ దిలీప్ కుమార్,ట్రైనింగ్ సభ్యురాలు గుండ వసంత,చిర్రు యమున,చిర అనిత ఎనగందుల క్రిష్ణవేణి,బిర్రు పారిజాత,బిర్రు రమ,చెన్న సుజాత,చిర్రు లక్ష్మి,చెన్న యొంత, కారంపూరి సంధ్య, చెన్న కావ్య తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా హోలీ పండగ

**ప్రజావినికిడి, (శంషాబాద్): మార్చి4,** శంషాబాద్ జోన్ కేంద్రంలో మంగళవారం నాడు హోలీ పండుగ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యువతి యువకులు ఉదయాన్నే లేచి తమ తమ బంధువులు స్నేహితుల వద్దకు వెళ్లి రంగులు తల్లి హోలీ ఆడారు ఈ సందర్భంగా హోలీ హోలీ అంటూ నినాదాలు చేస్తూ బస్తీలో కలియ తిరుగుతూ రంగుల చల్లుకోవడం విశేషం హోలీ పండుగ రోజు ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ స్నేహభావం ఐక్యతతో ఉండడానికి హోలీ పండుగ చక్కగా తోడ్పడుతుందని అన్నారు మొత్తం మీద హోలీ పండుగ ఘనంగా జరిగింది.







## హోలీ రే కేళి చెమ్మ కేళి రే హోలీ అంటూ ఆటపాటలతో పెద్దలు చిన్నారులు..



హోలీ సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ,సాయి నగర్ కాలనీ నందు హోలీ వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

-ప్రజావినికిడి,చంపాపేట

## ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### : బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** వచ్చే శనివారం 7వ తేదీన బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవ్వనున్న నేపథ్యంలో 129 సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గ మైనారిటీ సోదరులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని, రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా నాయకులు, మైనారిటీ సోదరులు సమన్వయ పరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అద్యక్షులు పుప్పాల భాస్కర్, వివిధ డివిజన్లకు చెందిన మైనారిటీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు

## కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

### : ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు దేవరాల రాకేశ్ డిమాండ్..






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (విఎన్ఆర్ ) బాచుపల్లి లో మహిళా విద్యార్థిపై జరిగిన లైంగిక వేధింపుల ఘటనపై ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు దేవరాల రాకేశ్ నిన్న తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నేడు ఈ ఘటనపై కేసును నమోదు చేసింది. ఇది మహిళా విద్యార్థుల భద్రత విషయంలో కళాశాల యాజమాన్యం చేసిన తీవ్రమైన నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని దేవరాల రాకేశ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాల యాజమాన్యం బాధ్యతారాహిత్యంతో వ్యవహరించకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగింది. మహిళా విద్యార్థినులకు భద్రత కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైంది..అని తీవ్రంగా విమర్శించారు.అదేవిధంగా,2021 సంవత్సరంలో కూడా ఈ కళాశాలలో ఒక మహిళా విద్యార్థిని హత్యకు గురైన ఘటనపై ఆరోపణలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తు చేస్తూ,ఇలాంటి పునరావృత ఘటనలు జరగడం కళాశాల పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.మహిళా విద్యార్థుల ప్రాణాలు, హక్కులు రక్షించడంలో విఫలమైన ఈ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కళాశాల గుర్తింపును రద్దు చేయాలని దేవరాల రాకేశ్ డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థినికి న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ నేత మన్నే రాజు





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** సీనియర్ నాయకులు, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా మత్స్య శాఖ,కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల వారికీ ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అలాగే డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ సమక్షంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ పరిణామం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే.ఎం గౌరీష్,లక్ష్మ రెడ్డి,రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్ట పాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి , మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు,ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

## వీధి కుక్క కరిచి ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు









**ప్రజావినికిడి, (శంషాబాద్): మార్చి4,** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని నర్ఖుడ గ్రామంలో మంగళవారం నాడు ఓ వీధి కుక్క ఇద్దరు బాలలను కరిచి గాయపరిచింది. ఈ సంఘటనలో ఇద్దరు చిన్నారులకు రక్త గాయాలు కాగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం నర్ఖుడ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ముందు నుంచి చౌదర్ గూడ గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు అభిషేక్ వికాస్ నడుచుకుంటూ వెళ్తుండగా వీధి కుక్క వారిపై అక్కడే తిరుగుతున్న వీధి కుక్క ఒక్కసారిగా వారిపై దాడి చేసింది. చిన్నారులు తప్పించుకునే లోపే కాళ్లు చేతులపై గాయపరిచింది. చిన్నారుల అర్థనాదాలు విన్న స్థానికులు వెంటనే స్పందించి కుక్కను తరిమి కొట్టారు. ఈ సంఘటనలో ఆ బాలురకు కాళ్లు చేతులకు రక్త గాయాలయ్యాయి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కుక్కలను గ్రామం నుంచి పారదూలాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చెరువులో గల్లంతైన గురుకుల విద్యార్థి డెడ్ బాడీ వెలికితీత..

### ఘటన స్థలాన్ని పరిశీలించిన మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్.






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల శివారులోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుకుంటున్న రాజు అనే విద్యార్థి వసతి గృహ శివారులో ఉన్న రాయికల్ గ్రామ చెరువులో పడి మృతి చెందాడు. తీవ్రంగా గాలించిన ఎన్డిఆర్ఎఫ్ బృందాలు బుధవారం నాడు విద్యార్థి రాజు డెడ్ బాడీని వెలికి తీశాయి వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కుమారుడి ప్రాణం పోయిందని రాజు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టడంతో ఘటన స్థలానికి చేరుకున్న మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ వివరాలు తెలుసుకొని కుటుంబానికి 7 లక్షలయాభై వేల రూపాయలు ఎగ్జిగ్రేషియో చెల్లిస్తున్నట్లు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు కలిపిస్తున్నట్టు తెలిపారు అదే విధంగా వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,పెన్నులు పంపిణీ చేసిన

### బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ గాగిల్లాపూర్ మల్లంపేట్ బౌరంపేట్ బహదూర్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను పంపిణీ చేసిన బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలియజేశారు అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి మాజీ సర్పంచ్ కావలి గణేష్ మల్లేష్ యాదవ్ ఏఆర్ సాధు యాదవ్ బెంబిడి మహేందర్ రెడ్డి విజయ్ గౌడ్ వేణు కుమార్ శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి.పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రెవెన్యూ శాఖలో 32వేల పెండింగ్ కేసులు

## కేసుల పర్యవేక్షనకు లీగల్ సెల్ ఏర్పాటు

## అసెంబ్లీలో మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

**అమరావతిమార్చి 4 ప్రజావినికిడి,**



రెవెన్యూ శాఖలో మొత్తం 32 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పెండింగ్ కేసుల పర్యవేక్షణ కోసం లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ఏపీ శాసనసభలోప్రశ్నోత్తరాలు సందర్భంగా రెవెన్యూ శాఖలో కోర్టు కేసులపై యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రశ్న లేవనెత్తారు. రెవెన్యూ శాఖలో భారీగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని.. దీంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. కబ్జాదారులు రెచ్చిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరముందని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. దీనిపై రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానం ఇచ్చారు.కేసులను త్వరగా పరిష్కరించేందుకు తహసీల్దార్లకు ప్రత్యేక అధికారాలు ఇచ్చామని చెప్పారు. కేసులు తేల్చేందుకు హైకోర్టు స్థాయిలో కూడా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. సీసీఎల్ఏ ఈ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. కోర్టు ధిక్కరణ రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పారదర్శకంగా కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కింద స్థాయి అధికారులకు కేసులు త్వరగా పరిష్కరించటంపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# పిపిపి విధానంలో వైద్య కళాశాల పూర్తి

## మొత్తం వ్యయం రూ. 8,480 కోట్లు -అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి,మార్చి 4 ప్రజావినికిడి,**

పది వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రెండు దశల్లో నిర్మాణం చేపడుతున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. వైసీపీ అరాచక పాలన కారణంగా సీట్ల సంఖ్య 11కి పడిపోయిందని, అయినా బెదిరింపులు ఆపడం లేదని విమర్శించారు. జగన్ ప్రైవేట్ కళాశాలల మాదిరిగా ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు ఇచ్చారన్నారు. రాబోయే రెండేళ్లలో పీపీపీ విధానంలో కళాశాలలు పూర్తి చేస్తామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. నాలుగు రోజుల విరామం తర్వాత ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలతో సభ కార్యకలాపాలను మొదలుపెట్టారు. ప్రైవేట్ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ఏర్పాటు చేయడంపై తణుకు ఎమ్మెల్యే ఏ.రాధాకృష్ణ ప్రశ్న లేవనెత్తారు. వైసీపీ హయాంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రగల్భాలు పలికారని, చాలా కళాశాలల్లో




పునాదులు కూడా పూర్తి కాలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం.. ప్రభుత్వ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో సీట్లు అమ్మే పద్ధతిని తెచ్చిందని.. 10 కళాశాలలను ఆరంభించి మధ్యలో వదిలేశారని విమర్శించారు. గత ప్రభుత్వం వైద్య కళాశాలల నిధులను దారి మళ్లించిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను పీపీపీ విధానంలో త్వరగా పూర్తి చేయాలని సంకల్పించడం శుభపరిణామమని పేర్కొన్నారు. 'పీపీపీలో కళాశాలల నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎప్పుడు పూర్తవుతుందో చెప్పండి. వైసీపీ పెట్టిన సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లను ఏం చేస్తారు' అని ప్రశ్నించారు. పీపీపీలో కళాశాలలు తీసుకునే వారిని జగన్‌మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సమాధానమిచ్చారు. 17 కళాశాలల్లో 11 నాబార్డు కింద, 3 కేంద్ర ప్రభుత్వం, 3 సాస్కి కింద మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం వ్యయం రూ. 8,480 కోట్లు అని అన్నారు. జగన్ హయాంలో కేవలం రూ.15 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని.. అందులో పులివెందుల కళాశాలకే దాదాపు రూ. 500 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 900 కోట్లు ఖర్చు చేసి పనులు చేపట్టిందని మంత్రి వివరించారు. కళాశాలలు నిర్మించామని వైసీపీ అసత్యాలు చెబుతోందని మంత్రి విమర్శించారు. పార్వతీపురంలో భూసేకరణ కూడా చేపట్టలేదని అన్నారు.

# 26 రకాల వివరాలతో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు: సీఎం చంద్రబాబు

**అమరావతిమార్చి 4 ప్రజావినికిడి,**









రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చేలా రూపొందిస్తున్న 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' (ఎఫ్ బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా అసెంబ్లీలోని తన చాంబర్‌లో అధికారులతో ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్, రైస్ కార్డ్, మొబైల్ నెంబర్, విద్యార్హతలు, వృత్తి, చిరునామా, వ్యవసాయ భూమి, ఇతర ఆస్తుల వివరాలు వంటి మొత్తం 26 రకాల అంశాలతో పకడ్బందీగా డేటాబేస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ డేటాబేస్ రూపకల్పన కోసం ఎస్‌జీఎస్‌డబ్ల్యూ, డిస్కమ్స్, పురపాలక శాఖ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్‌ఆర్‌ఎంఎస్, పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని సేకరించి ఇందులో పొందుపరచాలని సీఎం సూచించారు. ప్రస్తుతం 82 శాతం సమాచారం సిద్ధంగా ఉందని, వచ్చే ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ పూర్తిచేస్తామని అధికారులు వివరించారు.దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి.. ప్రభుత్వంలోని అన్ని శాఖల వద్ద ఉన్న డేటాను సమీకృతం చేయడం ద్వారానే సమాచారంలో కచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 'ఫ్యామిలీ కార్డు' అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దీనికి అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మళ్లీ వెలుగులోకి ఏపీ బ్రాండ్

**అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం**

**గత పాలనలో పారిశ్రామిక విధ్వంసం..**

**ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని వివరణ**

**పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం**

**ఏపీకి క్యూ కడుతున్న ప్రపంచ స్థాయి సంస్థలు**


**గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం**

**పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పిస్తూ నిర్ణయం**

**అమరావతిమార్చి 4 ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 20 నెలల కాలంలో సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగ కల్పన, వైద్య, విద్య తదితర కీలక రంగాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. కేవలం 20 నెలల్లోనే రాష్ట్రంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని సీఎం అధికారికంగా ప్రకటించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, వివిధ పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని గణాంకాలతో సహా వివరించారు. అలాగే మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కలిపి 30,500 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను కల్పించి మాట నిలబెట్టుకుంటామని ఆయన



స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీని కూడా నియమించినట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ సీఎం, 2019-24 మధ్య కాలంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ఆ సమయంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల వల్ల 913 కంపెనీలు మూతపడ్డాయని ఆర్బీఐ నివేదికే స్వయంగా వెల్లడించిందని సభ దృష్టికి తెచ్చారు. గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు చిరునామాగా ఉన్న ఏపీని, ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా మారుస్తున్నామని చెప్పారు. కేవలం 26 కొత్త పాలసీలతో వేగంగా అనుమతులు ఇస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన సదస్సులో ఏకంగా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా భవిష్యత్తులో 16 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.

**రాష్ట్రానికి అంతర్జాతీయ సంస్థలు**

ఎన్డీఏ కూటమి పాలనపై నమ్మకంతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయని చంద్రబాబు తెలిపారు. గూగుల్, టాటా-టీసీఎస్ వంటి దిగ్గజాలు విశాఖకు వచ్చాయని, త్వరలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లకు శంకుస్థాపన చేయబోతున్నామని ప్రకటించారు. అలాగే ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్, టాటా సంస్థ ద్వారా రూ.6 వేల కోట్ల పెట్టుబడితో మరో యూనిట్ రాబోతోందని చెప్పారు. పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం ఉద్ఘాటించారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఎకోసిస్టమ్, విశాఖలో ఐటీ హబ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువత నైపుణ్యాలకు పదును పెడుతున్నామని అన్నారు.

**వైద్యం - పర్యాటకం**

రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదని, అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుందని స్పష్టత ఇచ్చారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు కనీసం భూమిని కూడా చూపించలేకపోయారని విమర్శించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ఇక పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, సూర్యలంక, గండికోట వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**ఎక్సైజ్ ప్రక్షాళన**

గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని సీఎం మండిపడ్డారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ విచారణ జరుపుతోందని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం పారదర్శక విధానంతో అంతర్జాతీయ బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. విద్యా రంగంలోనూ తెలుగు భాషను కాపాడుకుంటూనే, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు: కేటీఆర్

**ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి**

**తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్**

**ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య**

**మార్చి 4 ప్రజావినికిడి,**



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

# మండలిని కుదిపేసిన లడ్డూ వ్యవహారం

**అమరావతిమార్చి 4 ప్రజావినికిడి,** :ఏపీ శాసనమండలిలోగందరగోళ పరిస్థితి నెలకొనడంతో చైర్మన్ మోషేన్ రాజు సభను గురువారానికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై తీవ్ర వాదోపవాదాలు నెలకొన్నాయి. ఈక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. చైర్మన్ పోడియం ఎక్కి నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. అంతకముందు.. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో రగడ చోటుచేసుకుంది. మాజీ సీఎం జగన్‌ను క్రిస్టియన్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు ఆందోళకు దిగారు. దీంతో సభను ఒకసారి వాయిదా వేశారు చైర్మన్. తిరిగి మొదలైన తర్వాత కూడా.. జగన్‌కు క్షమాపణ చెప్పాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'జగన్‌ను నేను క్రిస్టియన్ అని అన్నాను, ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని చెప్పమనండి అంటూ సవాల్ విసిరారు. 'టీవీలో చూసి ఉంటారు కదా జగన్... కాదని చెప్పమనండి' అని మంత్రి అన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కుటుంబంతో తిరుమల దర్శనానికి ఎందుకు రాలేదని నిలదీశారు. వైసీపీ సభ్యులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. దీంతో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి జగన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం తీవ్ర వివాదంగా



మారి.. పాలక, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, విమర్శలు కొనసాగుతుండగా.. రచ్చకు దారితీసింది.. లడ్డూ అంశంపై చర్చ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మండలి చైర్మన్ మోషేన్ రాజు ఇద్దరు క్రిష్టియన్స్ అంటూ వ్యాఖ్యానించారు. అయితే, అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు చైర్మన్ మోషేన్‌రాజు.. తాను క్రిస్టియన్ కాదని చెప్పారు.. తాను హిందువునని తెలిపారు మండలి చైర్మన్.. అంతేకాదు.. తనను క్రిస్టియన్ గా మార్చాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాకుండా.. అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు.. దీంతో, శాసన మండలిలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.. ఈ సందర్భంగా మళ్లీ మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు.. తాను మండలి చైర్మన్ క్రిస్టియన్ అనుకున్నాను.. ఆయన తాను హిందువును అని చెప్పారు.. అందుకే నా వ్యాఖ్యలు వెనక్కు



తీసుకుంటున్నాను అన్నారు.. మండలి చైర్మన్ కు తప్పు అయ్యిందని ఒప్పుకుంటున్నా అన్నారు అయినా, మండలిలో మంటలు తగ్గలేదు.. మొత్తంగా క్రిస్టియన్స్ వ్యవహారంలో మండలిలో రచ్చగా రేపగా.. మంత్రి అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా.. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాసేపు శాసన మండలి వాయిదా పడింది.. ఈ సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రసంగించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రూ.320లకు కిలో ఆవు నెయ్యి ఎక్కడైనా దొరుకుతుందా?' అని ప్రశ్నించారు. వీళ్లు హిందువులు ఎలా అవుతారంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి అన్నారు. రూ.320లకు ఆవు నెయ్యి కొనాలని అడుగుతున్న వైసీపీ సభ్యులు.. ఎమ్మెల్సీలు ఎలా అయ్యారని నిలదీశారు. సోమువీర్రాజు మాట్లాడుతున్న సమయంలో పోడియం వద్ద వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో చైర్మన్ సభను గురువారానికి వాయిదా వేశారు.

# హైదరాబాద్ లో భారీగా కల్తీ నెయ్యి స్వాధీనం

**బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో కల్తీ నెయ్యి దందా**

**గుట్టును రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు -460 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం**

హైదరాబాద్ **మార్చి 4 ప్రజావినికిడి,**



నగర నడిబొడ్డున సాగుతున్న కల్తీ నెయ్యి దందా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో పోలీసులు సుమారు 460 కిలోల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 18.26 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రముఖ బ్రాండ్ల పేర్లతో ఉన్న నకిలీ ప్యాకెట్లు, సీళ్లు, ప్యాకేజింగ్ యంత్రాలను పోలీసులు సీజ్ చేశారు. వినియోగదారులను మోసం చేసేలా ఈ ప్యాకేజింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. తక్కువ ధరకు వచ్చే నూనెలు, రసాయనాలు కలిపి ఈ నెయ్యిని తయారు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్వాధీనం చేసుకున్న నెయ్యి నమూనాలను ల్యాబ్ పరీక్షల కోసం పంపిన అధికారులు, నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా ?

**మార్చి 4 ప్రజావినికిడి,**

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం

ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ



నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం.

అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి

## యుద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం -విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్

**న్యూఢిల్లీమార్చి 4 ప్రజావినికిడి,**

ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు.

# మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి

## రాహుల్‌కు మందకృష్ణమాదిగ లేఖ

వరంగల్,**మార్చి 4 ప్రజావినికిడి,**



రాజ్యసభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలో భర్తీకాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాల్లో కూడా మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానమైనా మాదిగలకు అవకాశం కల్పించాలని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

--------------

# హిందూ పండగలంటే చిన్న చూపెందుకు

## సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

హైదరాబాద్**మార్చి 4 ప్రజావినికిడి,** :హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

------

# అవయవ దానం

## : కొత్త జీవితాలు ఇస్తూ ఏపీ రికార్డు

**మార్చి 4 ప్రజావినికిడి,**

అవయవ దానం అన్నది ఒక గొప్ప మానవతా సేవా భావం. గతంతో పోలిస్తే అవయవ దానం మీద జనాలలో చైతన్యం పెరిగింది. చాలా మంది అవయవ దానానికి ముందుకు వస్తున్నారు. మరణం తరువాత కూడా తమ అవయవాలు ఎందరికో ఉపయోగపడాలని ఆ విధంగా మరోసారి జన్మ ఎత్తి తాము ధన్యత పొందాలని అనేక మంది ఆలోచిస్తున్నారు. దాంతో దేశంలో అవయవ దానంలో ఏపీ ముందు వరసలోకి వచ్చింది. రాష్ట్రానికి ఆరవ స్థానం : ఇదిలా ఉంటే అవయవ దానంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరో స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అపెక్స్ బాడీ అయిన నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్రాల వారీగా అవయవ దాన జాబితా-2025ను తాజాగా ప్రకటించింది. దీని ప్రకారం చూస్తే కనుక ఏపీకి మంచి ప్లేస్ లభించింది. రాష్ట్ర విభజన తరువాత 2015లో ఏర్పాటు అయిన జీవన్ దాన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం తెస్తోంది అని అధికారులు చెబుతున్నారు.

**అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు :**

మరో వైపు చూస్తే ఇటీవల హైకోర్టు ప్రభుత్వాసుపత్రులలో అవయవాల మార్పిడి శస్త్ర




చికిత్సల గురించి ఆదేశాలు వెలువరించిన నేపథ్యంలో ఏపీలో అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగే ఆసుపత్రుల సంఖ్య మూడు నుంచి తొమ్మిదికి పెరిగింది. ఈ క్రమంలో విశాఖలోని కేజీహెచ్, విమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులు నుంచి ఎనిమిది కిడ్నీలు, ఒక లివర్ మార్పిడి చేయగా రక్త సంబంధీకుల నుంచి 87 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసినట్లు అధికారులు అంటున్నారు. తాజాగా విజయవాడ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండెను స్వీకరించి గుండె మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారు

**మానవత్వం వెల్లి విరుస్తోంది :**

మరో వైపు చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాదిలో కేవలం రెండు నెలల కాలంలోనే 18 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 64 అవయవాలు స్వీకరించి 64 మంది జీవితాల్లో వెలుగులు నింపారు. ఇది గడిచిన రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే గణనీయంగా అవయవ దాన కేసులు పెరుగుతున్నాయి అనటానికి నిదర్శనంగా ఉంది. గత ఏడాది మొదటి రెండు నెలల్లో 12 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 31 అవయవ దాన మార్పిడి జరిగితే, 2024లో 10 మంది బ్రెయిన్ డెడ్ వ్యక్తులు నుంచి సహకరించిన 30 అవయవాల మార్పిడి జరిగాయి. ఈ ఏడాది మరింతగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలు స్వీకరించి అవయవాలు కోసం ఎదురుచూస్తున్న బాధితులకు భరోసా కల్పించేందుకు జీవన్ దాన్ రంగం సిద్ధం చేస్తోంది.

**వారందరికీ నూతన జీవితాలు :**

రాష్ట్రంలో అవయవాలు ఆయుష్షు నిండి ఎదురుచూస్తున్న 1200 మంది బాధితులకు రాష్ట్ర జీవన్ దాన్ నూతన జీవితాలను ప్రసాదించింది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించి బాధితులకు అండగా నిలుస్తూ వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపింది. అలాగే గత ఏడాది కాలంలోనే 301 మంది బాధితులకు నూతన జీవితాలను ప్రసాదించి సరికొత్త చరిత్రను రాష్ట్ర జీవన్ దాన్ సృష్టించింది.

# ఆస్తులను కూడా వదిలేట్టుగా లేరు

## తన పొలం సర్వేకు నోటీసులపై మండిపడ్డ అంబటి

గుంటూరు,**మార్చి 4 ప్రజావినికిడి,**



కూటమి ప్రభుత్వం తనపై, తన కుటుంబంపై చేసిన పాశవికమైన దాడి అందరూ చూశారని మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు పేర్కొన్నారు. తనపై దాడి చేసిన వారు మినహా.. రాష్ట్ర ప్రజలు దీనిని దారుణమైన సంఘటనగా పరిగణించారని చెప్పుకొచ్చారు. తన ఆస్తులపై కూడా దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తనకు సత్తెనపల్లిలో 22 ఎకరాల పొలం ఉందని.. ఆ పొలానికి కూడా సర్వే పేరుతో నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు. బుధవారం గుంటూరులో మీడియాతో అంబటి రాంబాబు మాట్లాడారు. తన పొలాన్ని సర్వే చేయాలని ఎమ్మార్వో కార్యాలయం నుంచి తనకు నోటీసులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ తనిఖీ చేయమని చెప్పారని వారు తనకు చెప్పారన్నారు. తన పొలంలో స్విమ్మింగ్ పూల్, గెస్ట్ హౌస్ ఉందని.. సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు పని ఏమి లేదా అని ప్రశ్నించారు. వారు తన ఆస్తుల మీద పడ్డారని... తాను లీగల్‌గా కొనుకున్న స్థలం అదని చెప్పుకొచ్చారు. తాను వేరే వారి నుంచి పొలం కొనుక్కునే ముందే అందులో చిన్న బావి, పెంకుటిల్లు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి అధికారం శాశ్వతం కాదన్నారు. తన దగ్గర దాపరికాలు ఏమి ఉండవుని.. చంద్రబాబు, లోకేశ్ తన పొలం చూస్తాను అంటే రావాలని అన్నారు. తనను బయపెట్టాలని వారు అనుకుంటున్నారని.. రేపు గుంటూరులో తమ ఇంటికి కూడా నోటీసులు ఇస్తారేమోనని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# కీలక పోరుకు టీమిండియా సిద్ధం



● నేడు వాంఖడే మైదానం వేదికగా సెమీఫైనల్-2 ● ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్
● అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైనల్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది.పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది.

# బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి టాప్ ర్యాంక్

టీ20 వరల్డ్ కప్ మధ్యలోనే పొట్టి ఫార్మాట్లో ఆటగాళ్ల ర్యాంకింగ్‌లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. వరల్డ్ కప్‌లో దారుణంగా విఫలమైన అభిషేక్ శర్మ.. టీ20 నెంబర్ వన్ ర్యాంక్‌ను మాత్రం నిలబెట్టుకున్నాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ వరల్డ్ కప్‌లో రెండు సెంచరీలు సాధించిన పాక్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను సాధించాడు. ఏకంగా 848 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానానికి చేరుకున్నాడు. అభిషేక్ శర్మ ఖాతాలో 874 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఒకస్థానం దిగజారి మూడోస్థానంలో ఉన్నాడు. 783 రేటింగ్ పాయింట్లతో ఇషాన్ కిషన్ నాల్గో స్థానంలో, 749 రేటింగ్ పాయింట్లతో ఆరవ స్థానంలో తిలక్ వర్మ ఆరోస్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరాడు. ఈ ప్రపంచ కప్‌లో 292 పరుగులు చేసిన తర్వాత జింబాబ్వే బ్యాట్స్‌మెన్ బ్రియాన్ బెన్నెట్ ఆరు స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ర్యాన్ రికెల్టన్ 13వ స్థానానికి, ఐడెన్ మార్క్రామ్ 16వ స్థానానికి చేరుకున్నారు. సూపర్-8లో విండీస్‌పై అద్భుతంగా ఆడిన సంజు శాంసన్.. 25 స్థానాలు ఎగబాకి 40వ స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా కూడా బ్యాట్స్‌మెన్ జాబితాలో కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ 43వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగంలో టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ ప్రపంచకప్‌లో వరుణ్ చక్రవర్తి 12 వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్ రెండోస్థానంలో ఉండగా.. పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ 3వ స్థానానికి ఎగబాకాడు.ఆదిల్ రషీద్, కార్బిన్ బాష్ ఒక్కోస్థానం కోల్పోయి 4వ, 5వ స్థానాల్లో ఉన్నారు. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకోగా.. అర్ష్‌దీప్ సింగ్ ఆరు స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ పేసర్ లియామ్ డాసన్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 14వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి ఆరు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్ జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 328 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానానికి చేరుకోగా.. సైమ్ అయూబ్ మూడోస్థానానికి పడిపోయాడు. జాసన్ హోల్డర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. వరల్డ్ కప్ ముగిసేలోపు ఈ ర్యాంక్‌ల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.



# వాంఖడేను సైలెంట్ చేస్తాం



## టీమిండియాకు సామ్ కరన్ హెచ్చరిక

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నేడు జరగబోయే భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్ పోరుకు ముందే వాతావరణం వేడెక్కింది. మైదానంలోకి అడుగుపెట్టక ముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లు మైండ్ గేమ్స్ మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానుల్లో సెగ పుట్టిస్తున్నాయి. వాంఖడే స్టేడియం అంటేనే క్రికెట్‌కు పెట్టింది పేరు, అక్కడ ప్రేక్షకుల అరుపులతో స్టేడియం దద్దరిల్లిపోతుంది. అటువంటి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మారుస్తామని సవాల్ విసరడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలో జరగబోయే ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాలనే కసితో ఉన్న టీమిండియాను ఆ మాటలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. సెమీ ఫైనల్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సామ్ కరన్ మాట్లాడుతూ గురువారం వాంఖడే స్టేడియం చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు నవ్వుతూ చెప్పారు. "ఒకవేళ స్టేడియంలోని ప్రేక్షకులు నిశ్శబ్దంగా ఉన్నారంటే, మైదానంలో ఇంగ్లాండ్ జట్టు చాలా బాగా రానిస్తుందని అర్థం" అని వివరించారు. ముంబయి క్రౌడ్ ఇచ్చే మద్దతు తమకు తెలుసని, కానీ వారిని సైలెంట్‌గా చేయడం ద్వారా భారత్‌పై ఒత్తిడి పెంచవచ్చని కరన్ అభిప్రాయపడ్డారు. అభిమానుల అరుపులను నియంత్రించగలిగితే తాము మ్యాచ్‌లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నట్లేనని ధీమా వ్యక్తం చేశారు. సామ్ కరన్ చేసిన ఈ వ్యాఖ్యలు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. అప్పట్లో అహ్మదాబాద్‌లోని లక్షా ముప్పై రెండు వేల మంది ప్రేక్షకులను నిశ్శబ్దంగా మార్చడం కంటే సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదని కమిన్స్ చెప్పారు. అన్నట్లుగానే ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి లక్షలాది మంది భారతీయుల హృదయాలను బద్దలు కొట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో సామ్ కరన్ కూడా స్టేడియంను సైలెంట్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం భారత అభిమానులకు ఆ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. భారత్‌లో ఆడేటప్పుడు ఉండే హై వోల్టేజ్ శబ్దాన్ని తాము బ్లాక్ చేయగలమని సామ్ కరన్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఐపీఎల్ వంటి టోర్నీల వల్ల ఇక్కడి వాతావరణానికి, ప్రేక్షకులకు బాగా అలవాటు పడ్డారని చెప్పారు. "చాలా మంది యువ క్రికెటర్లు భారత్‌తో సెమీస్ ఆడాలని కలలు కంటారు, మాకు ఆ అవకాశం రావడం గొప్ప విషయం" అని కరన్ అన్నారు. స్టేడియం లోపల ఎంత సౌండ్ ఉన్నా దానిని ఒక అద్భుతమైన అనుభవంగా తీసుకుంటామని, కానీ అంతిమంగా మా లక్ష్యం మాత్రం స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చి ఫైనల్‌కు వెళ్లడమేనని కరన్ స్పష్టం చేశారు.భారత్, ఇంగ్లాండ్ జట్లు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో తలపడటం ఇది వరుసగా మూడోసారి. 2022లో అడిలైడ్‌లో జరిగిన సెమీస్‌లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేయగా, 2024లో జార్జ్ టౌన్ వేదికగా జరిగిన పోరులో భారత్ 68 పరుగులతో ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో సామ్ కరన్ మాట్లాడుతూ 2022లో తాము ఆడిన ఆ 'పర్ఫెక్ట్ గేమ్'ను మళ్లీ రిపీట్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ రోజు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారని, జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్ అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ను ఓడించినట్లు గుర్తు చేసుకున్నారు.

# హిస్టరీ క్రియేట్ చేయనున్న జస్‌ప్రీత్ బుమ్రా..



టీ20 ప్రపంచకప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండో సెమీఫైనల్ పోరుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్ కేవలం భారత్ ఫైనల్ చేరుతుందా లేదా అన్నదానికే పరిమితం కాలేదు.. టీమిండియా గన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కెరీర్‌లో ఒక మైలురాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 500 వికెట్ల క్లబ్‌లో చేరడానికి సరిగ్గా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు భారత క్రికెట్ చరిత్రలో కేవలం ఏడుగురు బౌలర్లు మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించారు. ఇప్పుడు ఆ దిగ్గజాల సరసన బుమ్రా పేరు కూడా చేరబోతోంది. ప్రస్తుతం బుమ్రా గణాంకాలు చూస్తే.. మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) కలిపి మొత్తం 499 వికెట్లు పడగొట్టాడు. ఇందులో టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 116 వికెట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్‌తో జరిగే ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా, అంతర్జాతీయ స్థాయిలో 500 వికెట్ల మార్కును అందుకున్న ఎనిమిదో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, అది కూడా గాయాల బెడదను తట్టుకుంటూ ఇన్ని వికెట్లు తీయడం బుమ్రాలోని అసాధారణ ప్రతిభకు నిదర్శనం. భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన జాబితాను పరిశీలిస్తే.. అనిల్ కుంబ్లే (956), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (717), కపిల్ దేవ్ (687), రవీంద్ర జడేజా (634), జహీర్ ఖాన్ (610), జవగల్ శ్రీనాథ్ (551) వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు బుమ్రా కూడా ఈ ఎలైట్ లిస్టులోకి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాంఖెడే వంటి బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకం కానుంది.

# పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా సర్ఫరాజ్ అహ్మద్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పేలవ ప్రదర్శన కనబర్చిన పాకిస్థాన్ జట్టులో భారీ ప్రక్షాళన చేపట్టినట్లు తెలుస్తోంది. జట్టుకు భారంగా మారిన సీనియర్ ఆటగాళ్లతో పాటు సపోర్ట్ స్టాఫ్‌ను మార్చే యోచనలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా ఆ జట్టు మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.గత ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న ఈ పదవిని సర్ఫరాజ్ అహ్మద్‌తో భర్తీ చేయాలని పీసీబీ భావిస్తున్నట్లు ఆ దేశ ఛానెల్ జియో న్యూస్ పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో బంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ సమయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఇటీవల ముగిసిన అండర్ 19 ప్రపంచకప్, అండర్ ఆసియా కప్ టోర్నీల్లో పాకిస్థాన్ జట్లకు సర్ఫరాజ్ అహ్మద్ హెడ్ కోచ్‌గా వ్యవహరించాడు.అతని మార్గదర్శకంలో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఆసియా కప్ గెలుచుకుంది. ఫైనల్లో భారత అండర్ 19 జట్టును ఓడించింది. అండర్ 19 ప్రపంచకప్‌లో మాత్రం భారత్ చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టుపై సర్ఫరాజ్ అహ్మద్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఆసియా కప్ గెలిచిన సందర్భంగా అతన్ని హెడ్ కోచ్‌గా నియమించాలనే డిమాండ్ వ్యక్తమైంది. పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీని ఆ దేశ అభిమానుల ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ పదవి గత ఐదు నెలలుగా ఖాళీ ఉంది. ఇటీవల సౌతాఫ్రికాతో సొంతగడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌ను పాకిస్థాన్ 1-1తో సమం చేసుకుంది. ఈ సిరీస్ సమయంలో అజార్ మహమ్మద్ తాత్కలిక



కోచ్‌గా పని చేశాడు. ప్రస్తుతం సర్ఫరాజ్ అహ్మద్ పాకిస్థాన్ లయన్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. యూఏఈలో ఇంగ్లండ్ లయన్స్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనున్న పాకిస్థాన్ షాహీన్స్ జట్టుతో ఉన్నాడు.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం పాకిస్థాన్ ఐదో స్థానంలో కొనసాగుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులతో శ్రీలీల!



తెలుగు హీరోయిన్ శ్రీలీల తెలివైన నిర్ణయాలతో ముందుకెళ్తోంది. టాలీవుడ్ సినిమాల్లో ఐటం పాటల్లో కొనసాగితే కెరీర్ ఎలా ఉంటుంది? అన్నది అమ్మడు ముందే గుర్తించి అలెర్ట్ అయింది. దీంతో హీరోయిన్ గా వచ్చిన అవకా శాలు సైతం వదులుకోవడానికి ఎంత మాత్రం వెనకడుగు వేయలేదు. హీరోయిన్ ఛాన్స్ ఎరతో? ఐటం పాటలోనూ లాక్ చేసే ప్రయత్నాలు కొందరు చేసే సరికి వారి అతి తెలివిని పసిగట్టి మొత్తం ప్రాజెక్ట్ నే వదులుకుంది. ఈ విష యంలో అమ్మడు ఎంతో తెలివిగా ఎస్కేప్ అయింది. అప్పటి నుంచి తెలుగు అవకాశాల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉంటుంది కొత్త అవకాశాలతో ఎవరు వచ్చినా? ఆచి తూచి మాట్లాడుతుంది. నిర్ణయాలు తీసుకునే ముందు మామ్ సలహా కూడా తీసుకుని ముందుకెళ్తుంది. ప్రస్తుతం శ్రీలీల తెలుగు సినిమాల కంటే హిందీ, తమిళ సినిమాలపై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ లో సంచలన మ్యూజికల్ లవ్ స్టోరీ ఆషీకీ 3 లో నటిస్తోంది. ఇందులో అమ్మడు కార్తీక్ ఆర్యన్ కు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాలో ఇంటిమేట్ సన్నివేశాలున్నా? అమ్మడు ఎంత మాత్రం రాజీ పడలేదు. స్క్రిప్ట్ డిమాండ్ చేస్తే తాను పూర్తిగా దర్శకుల హీరోయిన్ అని ప్రూవ్ చేయబోతుంది. ఈ సినిమా విజయం సాధిస్తే గనుక శ్రీలీల బాలీవుడ్ కెరీర్ మారిపోతుంది. ఒక్క విజయంతోనే అమ్మడు తారా స్థాయికి చేరిపోతుంది. శ్రద్ధాకపూర్ బాలీవుడ్ ఈ సినిమా సీక్వెల్ తోనే సంచలన నటిగా మారింది. మరి శ్రీలీల అంతటి అదృష్టవంతురాలు అవుతుందా? లేదా? అన్నది చూడాలి. మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే కార్తీక్ఆర్యన్- శ్రీలీల మంచి డాన్సర్లు. మ్యూజికల్ లవ్ స్టోరీ కావడంతో వాళ్లలో డాన్సింగ్ స్కిల్స్ ను కూడా దర్శకుడు అనురాగ్ బసు సద్వినియోగం చేసుకోగల్గితే సినిమాకు అదనంగా కలిసొస్తుంది. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే ఇదే కాంబినేషన్ తో మరో డైరెక్టర్ ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలొస్తున్నాయి. ఈ సినిమాకు -ఫీటమ్ పురా- అనే టైటిల్ కూడా పెట్టినట్లు ప్రచారంలో ఉంది. ఇదొక భారీ యాక్షన్ థ్రిల్లర్ అని వినిపిస్తోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే శ్రీలీల నెట్టింట సంచలనం అవుతుంది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో సినిమా లో ఛాన్స్ అంటే? ఆ వైబ్ వేరే లెవల్లో ఉంటుంది. తాజాతా కోలీవుడ్ స్టార్ ధనుష్ 55వ చిత్రంలోనూ శ్రీలీల హీరోయిన్ గా ఎంపికైంది. కెరీర్ ఆరంభంలోనే ధనుష్ తో నటించే ఛాన్స్ రావడం అంటే? ఎంతో లక్కీ గాళ్ అనే చెప్పాలి. దనుష్ కోసం ఎంతో మంది భామలు క్యూలో ఉంటే వాళ్లందర్నీ పక్కకు నెట్టి మరీ తెలుగు నటి ఛాన్స్ అందుకుంది. త్వరలో -ఉస్తాద్ భగత్ సింగ్- తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడీగా నటించింది. ఈ సినిమా హిట్ అయితే గనుక శ్రీలీల పేరు టాలీవుడ్ లో మరోసారి మారుమ్రోగిపోతుంది.

# గొప్ప మనసు చాటుకున్న అల్లు అర్జున్..

## పావలా శ్యామలకు ప్రతి నెలా ఆర్థిక సాయం



సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల ఎదుర్కొంటున్న కష్టాలపై అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ స్పందించారు. తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆమెకు శాశ్వత భరోసా కల్పిస్తూ తన ఉదారతను చాటుకున్నారు. పావలా శ్యామల, ఆమె కుమార్తె వైద్య ఖర్చులు, నిత్యవసరాల కోసం ప్రతి నెలా రూ. 10,000 అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వందలాది చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల, గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. సరైన ఆదరణ లేక, ఆర్థికంగా చితికిపోయి తన కుమార్తెతో కలిసి సికింద్రాబాద్ కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్నారు. తల్లీకూతుళ్లిద్దరి ఆరోగ్యం క్షీణించి, కనీసం మందులు కొనుక్కోలేని దీనస్థితిలో ఉన్నారని తెలుసుకున్న అల్లు అర్జున్ వెంటనే చలించిపోయారు. వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.


గతంలో చిరంజీవి వంటి పలువురు సినీ ప్రముఖులు ఆమెకు ఆర్థికంగా అండగా నిలిచారు. అయితే, అల్లు అర్జున్ ఒక అడుగు ముందుకేసి, తాత్కాలిక సాయం కాకుండా ప్రతి నెలా క్రమం తప్పకుండా డబ్బు అందేలా బాధ్యత తీసుకోవడం విశేషం. కష్టాల్లో ఉన్న తోటి కళాకారులను ఆదుకోవడంలో బన్నీ చూపిస్తున్న ఈ చొరవ పట్ల సినీ పరిశ్రమ వర్గాలు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కమల్, రజనీల మూవీపై సర్వత్రా ఆసక్తి

## వచ్చే యేడు షూటింగ్ మొదలవుతుందని టాక్



46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్ధతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.



## పెద్ది రైరై రారా పాటకు

# భారీగా లైక్స్

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినీమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి.అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.

# మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు




మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.

# యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా



యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613